# నాడు మైగ్రేషన్.. నేడు ఇరిగేషన్..!



మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల/నారాయణపేట

- పాలమూరు దశ దిశను మార్చిన ఘనత కేసీఆర్‌ది..
- ఆగస్టు నాటికి కర్వెనకు కృష్ణాజలాలు.. తర్వాతి రెండు,మూడు నెలల్లో ఉదండాపూర్‌కు..
- కాంగ్రెస్ అధ్యక్షుడికి నోటిదూల.. 55ఏండ్లు అధికారంలో ఉండి ఏం చేశారు..
- తాగునీరు, సాగునీరు కూడా ఇవ్వలే.. మహబూబ్‌నగర్ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్..
- పాల్గొన్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల



డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభిస్తున్న మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్8, ప్రభాతవార్త:** ఒకప్పుడు పాలమూరు అంటేనే మైగ్రేషన్ గుర్తుకొచ్చేదని, ప్రస్తుతం ఇరిగేషన్ గుర్తుకుంస్తుందని ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మహబూబ్‌నగర్‌లో పర్యటించారు. ముందుగా మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి రోడ్డులోని బాలికల ఐటీఐ కళాశాలలో సెయింట్ ఫౌండేషన్, మరియు శాంతానారాయణగౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణానికి సెయింట్ ఫౌండేషన్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం జడ్చర్లలో నిర్మించిన 560 డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను పేదలకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణ వచ్చాకే 24గంటల కరెంట్ వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రతి జిల్లాకు మెడికల్‌కళాశాల రావడం నిజం కాదా అన్నారు. తొమ్మిదేండ్లలో ఎక్కడి నుంచి ఎక్కడి దాకా వచ్చామో ఒక్కసారి గమనించాలన్నారు. డబ్బులు చాలా మందికి ఉండొచ్చని, కానీ మంచి చేయాలనే ఆలోచన రావడం గొప్ప విషయమన్నారు. మోహన్‌రెడ్డి మహబూబ్‌నగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 1001 గురుకులాలు స్థాపించిందని, 6లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన విద్యనందిస్తున్నామని చెప్పారు. నేడు గురుకులాల్లో చదివిన విద్యార్థులు గొప్ప గొప్ప సంస్థల్లో సీట్లు సంపాదించుకుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎంకేసీఆర్ నాయకత్వంలో



డబుల్ బెడ్రూం లబ్ధిదారులతో మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని, యువత స్కిల్ డెవలప్‌మెంట్ అప్‌గ్రేడేషన్‌పై దృష్టి సారించాలన్నారు. జడ్చర్ల సమావేశంలో మాట్లాడుతూ..పదవిని గడ్డిపోరకలా విసిరేసి త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అని కొనియాడారు. హైదరాబాద్ నుంచి హెలీక్యాప్టర్‌లో బయలుదేరినప్పుడు చెరువులు నిండిన నీళ్లతో, ఎర్రటి ఎండలోనూ జలకళను సంతరించుకున్న దృశ్యాలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చూయించారని చెప్పారు. కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్లు నిండితే ఈ ప్రాంతం అంతా సస్యశ్యామలం అవుతుందన్నాడు. మిడ్జిల్ మండలంలో 6 చెక్ డ్యాంలు కట్టి 5వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 628 చెరువులు ఉంటే మిషన్ కాకతీయలో భాగంగా 371 చెరువులకు మరమ్మతు చేశామన్నారు. ప్రస్తుతం 46వేల ఎకరాలకు సాగునీరందుతుందని, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయితే జడ్చర్ల నియోజకవర్గంలో లక్షా 44వేల ఎకరాలకు నీళ్లందుతాయని తన జన్మధన్యమవుతుందని లక్ష్మారెడ్డి చెప్పారన్నారు. ఇటీవలే జడ్చర్లలో కాంగ్రెస్ పాదయాత్రలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి లక్ష్మారెడ్డి లాంటి మంచి మనిషిని నోటికొచ్చినట్లు తిట్టారని, ఎన్నైనా తిట్టనీ... పోయిన సారి లక్ష్మారెడ్డికి 40వేల మెజార్టీ ఇచ్చిన్రు ప్రజలు, ఈ సారి 90వేల మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పండని పిలుపునిచ్చారు. ఇంకొక కాంగ్రెస్ పెద్ద మనిషి పాదయాత్ర చేస్తున్నాడని, ఎందుకు చేస్తున్నారో అర్థ కావడం లేదన్నారు. 55ఏండ్లు సక్కగ పరిపాలన చేస్తే ఇయ్యాల యాత్రలు చేసే గోస ఉండేది కాదు కదా...ఎవరూ చేయమన్నారు పాదయాత్ర అని ప్రశ్నించారు. 2014 కు ముందు తెలంగాణలో రైతుల, ఆడబిడ్డలు, సాగునీరు పరిస్థితి ఎట్లుండే ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఆరుగంటల కంటే ఎక్కువ కరెంట్ వచ్చిందా..అదీ రెండు దఫాలు ఇచ్చేవారని, కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లతో రైతులు నానా అవస్థలు పడ్డారని గుర్తుచేశారు. 14రోజులకు ఒక్కసారి నీళ్లొస్తుండే అని ఎండాకాలం వచ్చిందంటే ప్రజాప్రతినిధులకు భయమైతుండే అని, నీళ్ల కోసం ఎక్కడ అడ్డుకుంటారో అని మరీ నేడు ఆ పరిస్థితి ఉందా అన్నారు. నీళ్లిచ్చిన మాట వాస్తవం కాదా.. బంజారా హిల్స్‌లో వస్తున్న మిషన్ భగీరథ నీరే నేడు బంజారా తండాలో వస్తుందన్నారు. ఆగస్టు నాటికి కృష్ణాజలాలతో కర్వెన రిజర్వాయర్ నింపుతామని, తర్వాత రెండు మూడు నెల్లలో ఉదండాపూర్ నింపతామని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాంగ్రెస్ హయాంలో చెరువులను పట్టించుకోలే, ఒక్క పరిశ్రమ తేలేదు.. పింఛన్లు, సాగునీరు ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టుపై కేసులు పెట్టినా కృష్ణాజలాలను జిల్లాలో పారించామన్నారు. జడ్చర్లలో నేడు నియోజకవర్గంలో 32,477 మందికి ఆసరా పింఛన్లు అందజేస్తూ నెల నెలా రూ.7కోట్ల వరకు ఖర్చు చేస్తుందన్నారు. సమైక్యాంధ్రాలో మొత్తం 29లక్షలు మంది పింఛన్ పొందే వారు ఉన్నారని, ఏడాదికి ప్రభుత్వం రూ.800 కోట్లు ఖర్చు చేసిందన్నారు. తెలంగాణలో నేడు 46లక్షల మందికి ఆసరా పింఛన్ పేరిట రూ.12వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. 17లక్ష మందికి అందనంగా పింఛన్ ఇస్తున్నామన్నారు. ఇది నిజం కాదా అని కాంగ్రెస్ నేతలకు ప్రశ్నించారు. లెక్కలతో సహా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రెడీగా ఉంటారని కాంగ్రెస్ నాయకులు ఎక్కడికైనా రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం..దళితబంధుకు జైభీమ్..అని అనేక పథకాలకు మంగళం పాడుతారన్నారు. కాంగ్రెస్ వస్తే 200 పింఛన్, ఆరు గంటల కరెంట్ అన్నారు. దశాబ్దాల సమస్య తండాలో స్వరాజ్యం నినాదంలో జీపీలుగా మార్చామని, గతంలో ఎవరూ పట్టించుకోలేదన్నారు. దశాబ్ది ఉత్సవాల్లోనే పోడు భూములకు పట్టాలు కూడా అందించనున్నామన్నారు.

అనంతరం సభ్యాధ్యక్షుడు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల జనాభా బాగా పెరిగిందని గ్రేడ్ -1 మున్సిపాలిటీ కింద అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

**శిలాఫలకాలకు పరిమితం కాలె..**

అంతకముందు మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో 70 ఏండ్లు పరిపాలించి ఏం చేశారని 200 పింఛన్, 3గంటల కరెంట్ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు, బీమా, 24 గంటల కరెంట్, కల్యాణలక్ష్మి లాంటి అన్ని పథకాలు పోతాయని, కనీసం తాగునీళ్లు కూడా ఇవ్వలే నేతలు నేడు ఎన్నికలప్పుడు వచ్చి మాయమాటలు చెబుతారని నమ్మిమోసపోవొద్దన్నారు. సెజ్ వల్ల జడ్చర్ల రూపురేఖలు మారాయన్నారు. గతంలో - మిగతా2లో..

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు...

**నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి, జూన్ 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం బిజినపల్లి మండలంలోని పాలెం పెంటోని చెరువులో గంగమ్మకు, కట్ట మైసమ్మ తల్లికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులో మర బోటులో తిరిగి సంతోషం వ్యక్తం చేశారు. కట్టమైసమ్మ వద్ద గ్రామస్తులకు ఏర్పాటు చేసిన వన భోజనాల్లో పాల్గొని బోజానాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా చెరువులో పూడిక తీసి కట్టలను పటిష్టపరిచి తూములను, కాల్వలను మరమ్మత్తులు చేసినందుకే నేడు నియోజకవర్గంలోని అన్ని చెరువులు నిండుకండులా కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతన్నలు సాగు చేసే 3 పంటలకు సాగునీరు అందుతుందని హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



చెరువులో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

## శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జులై7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిషేదాజ్ఞలు

**గద్వాల ప్రతినిధి,జూన్ 08 ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గురువారం నుండి జులై 7వ తేదీ వరకు జోగులాంబ గద్వాల జిల్లావ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలను జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ కె. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. 1861 పోలీస్ చట్టం రూల్ 30 లోని నిబంధనల మేరకు నిషేదాజ్ఞల సమయంలో డీఎస్పీ లేదా ఎస్పీస్థాయి అధికారి నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే ఆయుధాలు, పేలుడుసామాగ్రి, కర్రలు వంటివి తీసుకువెళ్లడం నిషేధమని, రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలుగా ఏర్పడటం వంటివి నిషేధం అని తెలిపారు. లౌడ్ స్పీకర్లు, డిజెల ద్వారా సందేశాలు ఇవ్వడం, మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్లను వినియోగించడం నిషిద్ధమని ఎస్పీ వెల్లడించారు. ఎవరైనా పై నిషేదాజ్ఞలను ఉల్లం ఘించినట్లయితే 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని ఎస్పీ వెల్లడించారు. అయితే పై నిషేదాజ్ఞల నుండి విధులలో ఉన్న పోలీసు అధికారులు, మిలిటరీలోపని చేసేవారు, హోంగార్డులు ముందస్తు అనుమతి పొందిన అంతిమయాత్ర ర్యాలీలకు మినహాయింపు ఇచ్చినట్లు ఎస్పీ పేర్కొ న్నారు. పై ఉత్తర్వులు గురువారం నుండి జులై 7వ తేదీ సాయంత్రం వరకు అమలులో ఉంటాయని ఎస్పీ వెల్లడించారు.



జిల్లా ఎస్పీ సృజన

## తెలంగాణ ఏర్పడ్డాక మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు:జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మ



ఫిష్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, జడ్పీ ఛైర్‌పర్సన్

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 08 ప్రభాతవార్త :** తెలంగాణ ఏర్పడ్డాక మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని గురువారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని నాన్‌వెజ్ మార్కెట్‌లో నిర్వహించిన ఫీస్ పెస్టివల్‌లో జిల్లా జడ్పీచైర్‌పర్సన్ వనజమ్మ అన్నారు.తెలంగాణ అవతరణ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిష్ ఫెస్టివల్స్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నీళ్లతో నిండుగు చెరువులు లభిస్తున్నా యన్నారు. తెలంగాణ రాకపూర్వము సుదూర ప్రాంతాల నుంచి చేపలు తెచ్చి అమ్మేవారు. కానీ ఇప్పుడు చెరువులపై మత్స్యకారులకు పూర్తి హక్కులు కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేన న్నారు. సీఎం కెసిఆర్ ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యరంగం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. రాష్ట్రంలోని చెరువులు, కుంటలపై మత్స్యకారులకే - మిగతా2లో..

## తెలంగాణలో చేప మాంసం వినియోగం పెంచాలి..

**- మత్స్య కళాశాల విద్యార్థులు చేపల వంటలు చేసి అమ్మడం అభినందనీయం - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,జూన్8,ప్రభాతవార్త:** చికెన్, మటన్ వినియోగం తగ్గించి తెలంగాణలో చేప మాంసం వినియోగాన్ని పెద్ద ఎత్తున పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫిష్ పెస్టివల్‌ను మంత్రి నిరంజన్‌రెడ్డి , జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో సమృద్ధిగా చేపలు లభిస్తున్నాయని ప్రతి గ్రామంలో కృష్ణా నీళ్లతో నిండుగా చెరువులు కళకళలాడుతున్నాయని , వానకాలం వస్తే తప్పా గతంలో చేపలు దొరికేవి కావని , ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో రిజర్వాయర్‌లో ఏడాది పొడవునా చేపలు లభిస్తున్నాయని మంత్రి తెలిపారు. మిషన్ కాకతీయలో భాగంగా చెరువులను ఆధునీకరణ, పటిష్టం చేసి నీటి సౌలభ్యతను ఏర్పాటు చేయడం వల్ల చెరువులు చేప పిల్లలతో కళకళలాడుతున్నాయని ఇందుకు తోడుగా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం కూడా ఉచితంగా మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేయడంతో మత్స్యకారులను ఆర్థిక అభివృద్ధి చేయడంతో పాటు మత్స్య సంపదను గణనీయంగా పెంచుకున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు తెలంగాణ ప్రాంత చేపలను ఇతర రాష్ట్రాలకు పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో తొలి మత్స్య కళాశాలను పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేశామని ఆ విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని వెళ్లిపోయారని మంత్రి తెలిపారు. మత్స్య కళాశాలకు చెందిన విద్యార్థులు స్వయంగా చేపల వినియోగం పెంచేందుకు వంటలు తయారు చేసి అమ్మడం అభినందనీయమని మంత్రి కళాశాల విద్యార్థులను కొనియాడారు. మత్స్య సహకార సంఘంలోని సభ్యులు ఉచిత చేప పిల్లలతో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఆర్థికంగా పురోగతి సాధించాలని మంత్రినిరంజన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి మత్స్య పారిశ్రామిక అసోసియేట్ అధ్యక్షుడు బొలెమోని కృష్ణయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట బాలరాజు, కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, కృష్ణయ్య, జిల్లా అధికారులు , సిబ్బంది మత్స్య సహకార సంఘం సభ్యులు , మత్స్య కళాశాల విద్యార్థినిలు , తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



ఫిష్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



చేపల బిర్యాని రుచి చూస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## రూ.500ల కోట్లతో (ఎస్‌జిడి) ఫార్మా కార్నింగ్..!

**టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజచేసిన మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యే ఆల**

**మూసాపేట,జూన్ 08 ప్రభాతవార్త :** మూసాపేట మండల పరిధిలోని వేముల గ్రామంలో ఎస్‌జిడి ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో రూ. 500ల కోట్లతో ఫార్మా కార్నింగ్ టెక్నాలజీ ప్లాంటుకు మంత్రి కెటిఆర్ భూమిపూజ చేశారు. మూసాపేట మండల కేంద్రం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి కెటిఆర్‌కు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఇలాంటి కంపెనీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఈ కంపెనీ పూర్తయితే దాదాపు 1500ల నుండి 2 వేల మందికి ఉపాధి దొరుకుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటి కంపెనీ దేవరకద్ర నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అలాగే అదే కంపెనీలో అమెరికా ఫ్రెంచ్ ఇండియా మూడు దేశాల ఆధ్వర్యంలో 500ల కోట్ల వ్యయంతో ఎస్‌జిడి ఫార్మా కార్నింగ్ టెక్నాలజీ ప్లాంటును నిర్మించడానికి ముందుకొచ్చిన కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చక్కటి మనసున్న మంచి వ్యక్తి అని కష్టపడే వ్యక్తని తెలిపారు. గతంలో దేవరకద్ర నియోజకవర్గానికి 40 వేల ఎకరాలకు సాగునీరు అందలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 98వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని కరివెన ప్రాజెక్టు పూర్తయితే మరో 60 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో 30 చెక్ డ్యాములు పూర్తి చేశామని చెక్ డ్యాములు కట్టడం వల్ల మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుందని అలాగే రైతులకు సాగునీరు పుష్కలంగా దొరుకుతుందని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 12 వేల మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం అందజేశామని అలాగే 8 వేల మందికి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చిందని తెలిపారు. ఇంత అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని 2014 ఎన్నికలలో 17 వేల మెజార్టీతో గెలిపించారని అలాగే 2018 ఎన్నికలలో 37 వేల ఓట్ల మెజార్టీ వచ్చిందని మూడోసారి 70 వేల ఓట్లమెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించాలని కోరారు. మంత్రులకు ధీటుగా మీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమని తెలిపారు. దేశంలో 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్రంలో జరగని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరుగుతు న్నాయని ముఖ్యమంత్రి కెసిఆర్ వల్లే సాధ్యమని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలోనే - మిగతా2లో..



భూమిపూజ చేస్తున్న మంత్రులు కెటిఆర్,శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు

## మల్లమ్మ కుంటను మింగేస్తున్నారు...

**- చెరువుల పండుగ కాదు... కబ్జాల పండుగ**

**- అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నేత దేవినేని సతీష్‌మాదిగ**



మల్లమ్మ కుంటను పరిశీలిస్తున్న అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నేత దేవినేని సతీష్‌మాదిగ

**అచ్చంపేట, జూన్ 08 ప్రభాతవార్త:** మిషన్‌కాకతీయ పథకం ద్వారా గ్రామాల్లోని చెరువులను పునరద్ధరించి తాగునీరు, చేపల పెంపకానికి ఉపయోగపడేలా చేస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు చెరువుల పునరద్ధరణను గాలికి వదిలేసి కబ్జాలు చేసుకుంటూ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా చెరువుల పండుగలను నిర్వహించడం విడ్డూరంగా ఉందని, చెరువుల పండుగ కాదు... కబ్జాల పండుగ అని అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నేత దేవినేని సతీష్‌మాదిగ ఆరోపించారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని మల్లమ్మ కుంటను తన అనుచరులతో కలిసి సందర్శించారు. మల్లమ్మ కుంటను సుందరంగా తీర్చిదిద్ది రూ.10కోట్లతో మినీ ట్యాంక్ బండ్‌ను ఏర్పాటు చేస్తామని గత పురపాలక ఎన్నికల సమయంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన నేటికి మల్లమ్మ కుంట మురికికుంటగా మారిందే తప్ప పునరద్ధరణకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మల్లమ్మకుంటకు 6 ఎకరాల భూమి ఉండాల్సి ఉండగా అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జాలు చేయడంతో 2 ఎకరాల్లో చెత్త చెదారంతో నిండిపోయి మురికికుంటగా దర్శనమిస్తుందని ఆయన పేర్కొన్నారు. మల్లమ్మకుంట పరిసర ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ భూమిని కబ్జా చేసి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినప్పటికి అధికారులు, పాలకులు మాత్రం పట్టించుకున్న పాపన పోలేదని ఆయన పేర్కొన్నారు. మల్లమ్మకుంటలో గతంలో మలమ్మ దేవాలయం ఉండేదని, ఇక్కడి ప్రజలు మత్స్య సంపదను పెంచుకొని - మిగతా2లో..

# ఒంటి కాలుపై పీయూ అధ్యాపకుల నిరసన

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త :** కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను, అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పాలమూరు యూనివర్సిటీ అధ్యాపకులు (పుటా) గురు వారం ఒంటికాలుపై నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 12యూనివర్సిటీల్లో పని చేస్తున్న 1335 మందిని రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో ఉస్మానియా యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించే రాష్ట్ర సదస్సుకు సంబంధించిన చలో ఉస్మానియా యూనివర్సిటీ వాల్‌పోస్టర్‌ను పీయూలో విడుదల చేశారు. సదస్సుకు పాలమూరు యూనివర్సిటీ నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లాని నిర్ణయించి నట్లు తెలిపారు. అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని నెల రోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నాటి తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీలు ముందు వరుసలో నిలబడ్డాయని, ఉద్యమకారులను తీర్చిదిద్దిన అధ్యాపకుల బతుకులు మాత్రం భారంగా మిగిలిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు విశ్వవిద్యాల యంలో 80 అధ్యాపకులు బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. డిగ్రీ,ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకుల ను రెగ్యులరైజ్ చేసిన మాదిరిగానే యూనివర్సిటీ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రెగ్యుల్‌రైజ్ చేసే వరకు ఆందోళన విరమించని, రోజు శాంతియుత మార్గంలో నిరసన వ్యక్తం చేస్తూనే ఉంటామన్నారు. నిరసనలో పుటా అధ్యక్షుడు డా.వంగరి భూమయ్య, అధ్యాపకులు పర్వతాలు, అర్జున్‌కుమార్, రవికుమార్, స్వాతి, నరేశ్, సోమేశ్,చెన్నయ్య, విజయ్ భాస్కర్,జావేద్, వెంకటేశ్,రవికాంత్, సుదర్శన్,వేణు,సోమేశ్, సింగ్, రంగప్ప, గురుస్వామి, శ్రీలత, రాఘవేందర్, నాగరాజు పాల్గొన్నారు.



పీయూలో ఒంటికాలుపై నిరసన తెలుపుతున్న పీయూ కాంట్రాక్టు అధ్యాపకులు

# కేటీఆర్‌వి పచ్చి అబద్ధాలు..

**- టీపీసీసీ నేత జి హర్షవర్ధన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్8, ప్రభాతవార్త :** పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు విషయంలో మంత్రి కేటీఆర్ చెబుతున్నవి పచ్చి అబద్దాలని టీపీసీసీ నేత గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలోపు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద 60టీఎంసీల నీల్లు పాలమూరు పొలాలకు పారిస్తామని చెప్పారన్నారరు. నాగర్‌కర్నూల్ సభలో సీఎం కేసీఆర్ ఆగస్టులోపు 60టీఎంసీల నీళ్ల ఇస్తామంటున్నారని ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. నార్లాపూర్ వద్ద ఉన్నది ఒకటే మోటారు అని 5 మోటార్లు 24గంటలు నీటిని తోడితే ఒక టీఎంసీ నీరు అవుతుందని, అంటే..5 మోటార్లు 60 రోజులు నిరాటంకంగా నడిస్తే 60టీఎంసీలు అవుతుందని కానీ అక్కడ ఉన్నది కేవలం ఒక్కటే మోటారు అని, ఒక్క మోటారు 60టీఎంసీలు ఎత్తిపోయాలంటే 360రోజులు అవుతుందని అది ఎలా సాధ్యమన్నారు. వెంటనే నాలుగు మోటార్లు ఎత్తిపోద్దామన్నా ప్రస్తుతం అక్కడన నీరు లేదన్నారు. వర్షాలు లేనిది జూరాల, శ్రీశైలం నిండనిది నీళ్లు ఎలా వస్తాయని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.

# కరువు నేలలో కృష్ణాజలాలు..

**- మద్దిగట్ల చెరువుల పండుగలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి**



చెరువు పండుగలో పాల్గొన్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్8, ప్రభాతవార్త :** రైతు కన్నీళ్లతో తప్పా నీళ్లతో తడవం మర్చిపోయిన నేల ..మండు వేసవి లోనూ నిండుకుండలను తలపిస్తున్నదని భూత్పూర్ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చెరువు పండుగలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బతుక మ్మలను మహిళలు కొలాటాలు, బొడ్డెమ్మలతో ఘనంగా చెరువు లో నిమజ్జనం చేశారు. అనంతరం చెరువు కట్టపై సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక్, సింగిల్‌విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, చౌలతండా సర్పంచ్ శ్రీనునాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రాంరెడ్డి, ఉప సర్పంచ్ పిట్టల శేఖర్, శివ, రాములు, సెక్రెటంరీ గోపీ,ఇరిగేషన్ శాఖ ఏఈ హరీశ్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాడు మైగ్రేషన్.. నేడు ఇరిగేషన్..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

మనం కూలీ పోతుంటిమి..నేడు మన ప్రాంతానికే కూలీకి వలసలు వస్తున్నారని, వ్యవసాయ కూలీకి సైతం గౌరవం పెరిగిందన్నారు. దివిటిపల్లిలో ఇండస్ట్రీ వచ్చిందని, అందరికీ ఉపాధి ఉద్యోగాలు వస్తాయన్నారు. గతంలో మహబూబనగర్‌ను దివాలా తీయించారని, మత కల్లాల రూపంలో చెడగొట్టినవారే మళ్లీ వస్తున్నారని నమ్మి ఆగం కావొద్దన్నారు. భవిష్యత్తులో పాలమూరుకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉందని ఎవరి మాయలో పడొద్దని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 14అసెంబ్లీ స్థానాల్లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, అబ్రహాం, కార్పొరేషన్ల చైర్మన్లు సాయిచంద్, వాల్యానాయక్, జెడ్పీ చైర్‌పర్సన్లు, స్వర్ణసుధాకర్‌రెడ్డి, శాంతకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నరసింహ, జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దొరెపల్లి లక్ష్మీరవీందర్,వైస్ చైర్‌పర్సన్ సారికారామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, సాట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్‌గౌడ్, ఉమాశంకర్‌గౌడ్, శశికిరణ్, దేవా, సతీష్, చైతన్యచౌహాన్, నాయకులు పిట్టల మురళి, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్,హఫీజ్, ప్రీతం, టైగర్ నర్సింహులు, జీనురాల సత్యం, సూరి, చెన్నకేశవులు యాదవ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పడ్డాక మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు:జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మ

**మొదటి పేజీ తరువాయి భాగం...**

పూర్తి హక్కులు ఉన్నాయన్నారు. మత్స్యకారులు తకునకవ ధరకే చేపలు అమ్ముకోకుండా సబ్సిడిపై వాహనాలతో పాటు ఫిష్ ఔట్‌లెట్ వాహనాలను సబ్సిడిపై సమకూర్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకుని ఆర్థికంగా, వృత్తిపరంగా అభివృద్ధి చెందాలని మత్స్యకారులకు పిలుపునిచ్చారు.2014కు ముందు తెలంగాణ ప్రాంతంలో మత్స్యరంగం పూర్తిగా నిరాదరణకు గురైందన్నారు. సీఎం కెసిఆర్ ఆదేశాలతో అన్ని నీటి వనరుల్లో ఉచితంగా చేప పిల్లలను వదులుతున్నామన్నారు. 2014కు ముందు 1.90 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో మత్స్య సంపద 4 లక్షల టన్నులకు చేరిందన్నారు. మత్స్య సహకార సంఘంలోని సోదర, సోదరీమణులు ఉచిత చేప పిల్లలతో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. సభకంటే ముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను సందర్శించి అనేక రకాల చేపలను పరిశీలించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ అనసూయ, కుల సంఘాల నాయకులు, మత్స్యకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఊరూరా చెరువు పండుగ..

**వీపనగండ్ల,జూన్8,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఊర చెరువు పండుగ కార్యక్రమం చాలా వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చెరువు దగ్గర ఊరూరా చెరువు పండుగను సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘం సభ్యులు బతుకమ్మలతో సంబరాలు నిర్వహించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లకి పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ... మిషన్ కాకతీయ కార్యక్రమంలో చెరువుల పూడికను తీసి చెరువులో నీటిని నిలువ చేసి మత్స్య కార్మికులకు చేపల లాభదాయకం వచ్చేట్టుగా నీలి విప్లవం తీసుకురావడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాండు నాయక్, ఎస్ఐ రామన్ గౌడ్, ఆర్ఐ కురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి నరేష్, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల సాయిబాబా, మహిళా సంఘాల సభ్యులు , అంగన్వాడీ టీచర్లు సువర్ణ, సుగుణ, కమల, మహేశ్వరి , ఎల్లమ్మ, అంగన్వాడీ ఆయాలు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు అంబలి కేంద్రాలు... నేడు అభివృద్ధి పరుగులు..!

**50 ఎకరాల రైతు కూడ ఉపాధి లేక వలసబాట పట్టాడు**

**సీఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో ముందుకు**

**బివిఆర్ మోహన్‌రెడ్డి లాంటి గొప్పవ్యక్తి ఈ జిల్లాలో పుట్టడం మన అదృష్టం**

**సెయింట్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో సాఫ్టేర్ పరిశ్రమ ఏర్పాటు చేయాలి**

**స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్ 08 ప్రభాతవార్త :** కృష్ణ, తుంగ భద్ర నదులు ప్రవహిస్తున్నా సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కనీసం తాగు,సాగునీరు అందక అన్నదాతలు వలస వెళ్లగా ఉన్నవారికి తిండి లేక అంబలి కేంద్రాలపై ఆధారపడే దుస్థితి ఉండేదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. 50 ఎకరాల రైతు కూడా నీళ్లలేక, ఉన్నా కరెంటు రాక ఉపాధిలేక వలస బాట పట్టాడని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి రోడ్డులో ఉన్న బాలికల ఐటిఐ కళాశాలలో సెయింట్ ఫౌండేషన్, శాంతా నారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణానికి మంత్రి కెటిఆర్, మల్లారెడ్డి, సెయింట్ ఫౌండేషన్ ఛైర్మన్ బివి ఆర్ మోహన్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. సమైక్య రాష్ట్రంలో పడ్డ కష్టాలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో పరిష్కారం లభించిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో ముందుకు పోతున్నామని అన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి, మహెంద్రనాథ్, జైపాల్‌రెడ్డి లాంటి గొప్పగొప్ప నాయకులు పుట్టినగడ్డ ఇదని, ఇక్కడే సెయింట్ ఫౌండేషన్ అధినేత పద్మశ్రీ బివిఆర్ మోహన్‌రెడ్డి జన్మించడం ఈ ప్రాంత వాసుల అదృష్టమని అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా స్థానిక నిరుపేద మహిళల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా వంద రోజుల శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. పుట్టిన గడ్డ రునం తీర్చుకుంటున్నందుకు మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్‌లో సెయింట్ ఆధ్వర్యంలో ఐటి పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఐటి టవర్‌లో ఒక లక్ష చదరపు అడుగుల స్పేస్ కాని టిఎస్ఐఐసి ద్వారా భూమిని కానీ ఇస్తామని తెలిపారు. ఐటి టవర్ నుంచి ఎయిర్ పోర్టు కేవలం ఒక గంట ప్రయాణం మాత్రమేనని, పరిశ్రమల ఏర్పాటుకు ఈ ప్రాంతం ఎంతో అనుకూలమని అన్నారు. వారికి ఎలాంటి సహకారం అవసరమైనా తాము తమ కుటుంబం అండగా నిలుస్తామన్నారు. సురవరం ప్రతాపరెడ్డి, మహెంద్రనాథ్, జైపాల్‌రెడ్డి లాంటి గొప్ప గొప్ప నాయకులు పుట్టిన గడ్డ ఇదని కొందరు రాజకీయంగా ఎదిగినా ఈ ప్రాంతానికి ఏం చేయకపోగా అభివృద్ధి చేస్తున్న తమను అడ్డుకునే కుట్ర చేస్తున్నారని వాపోయారు. కులం, మతం పేరిట కుట్రు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. ఎవరూ పేదింట పుట్టాలని అనుకోరని అవకాశం టాటాబిర్లా లాంటి గొప్పవారి ఇంట పుట్టాలని కోరుకుంటారని అన్నారు. ఎంతో కష్టపడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న మాలాంటి వాళ్లని అనవసరంగా ఇబ్బందులు పెట్టవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని, కాలువలకు అడ్డంపడితే కాలులు వేసి తొక్కేస్తామని హెచ్చరించారు.


స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు భూమిపూజ చేస్తున్న మంత్రులు కేటీఆర్,మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఫౌండేషన్ల నిర్వాహకులు శ్రీహిత, ప్రతిన్య

**బివిఆర్ మోహన్‌రెడ్డికి పాదాభివందనం చేసిన మంత్రి...**

సెయింట్ ఫౌండేషన్ ఛైర్మన్ పద్మశ్రీ బివిఆర్ మోహన్‌రెడ్డికి మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ సమావేశ వేదికపైనే పాదాభివందనం చేశారు. పేద మహిళల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రి అయి ఉండి ఏ మాత్రం భేషజాలు లేకుండా గొప్ప పని చేస్తున్న మోహన్‌రెడ్డికి మంత్రి డా. బి. శ్రీనివాస్‌గౌడ్ పాదాభివందనం చేయడం ఎంతో గొప్ప విషయమని మంత్రి కెటిఆర్ ప్రశంసించారు. మంచి చేస్తున్న వారిపై అభిమానాన్ని చాటుకోవడం అభినందనీయమన్నారు.

**శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత...**

సెయింట్ ఫౌండేషన్, శాంతా నారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 100 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవంతో పాటు వారిని వివిధ ఉద్యోగాల్లో నియమిస్తూ ఆఫర్ లెటర్‌లను మంత్రులు కెటిఆర్, డా.వి.శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, బివిఆర్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.


స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు భూమిపూజ చేస్తున్న మంత్రి కేటీఆర్, శ్రీహిత, ప్రతిన్య

**శ్రీహిత, ప్రతిన్యలను అభినందించిన మంత్రి కెటిఆర్...**

శాంతా నారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్టు ఛైర్‌పర్సన్ శ్రీహిత, సెయింట్ ఫౌండేషన్ ఛైర్మన్ బివిఆర్ మోహన్‌రెడ్డి మనవరాలు ప్రతిన్యలను మంత్రి కెటిఆర్ అభినందించారు. మహిళల కోసం నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కూడా కల్పించడంపై అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,గువ్వల బాలరాజు, అబ్రహాం,సెయింట్ ఎండి కృష్ణారెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, కలెక్టర్ రవినాయక్, ఎస్సీ కె.నరసింహ, కార్పోరేషన్ ఛైర్మన్లు ఆంజనేయగౌడ్, వాల్యానాయక్, ఇంతియాజ్, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న,మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, జిల్లా రైతుబంధు సమితి ఛైర్మన్ గోపాల్ యాదవ్,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఛైర్మన్ శాంతన్న యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు శివరాజ్, వినోద్, కరుణాకర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రూ.500ల కోట్లతో (ఎస్‌జిడి) ఫార్మా కార్నింగ్..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అతిపెద్ద పారిశ్రామిక రంగంగా తెలంగాణ నిలుస్తుందని తెలిపారు. దివిటిపల్లి దగ్గర అమరరాజా బ్యాటరీ కంపెనీ నిర్మాణానికి భూమి పూజ చేశామని కంపెనీతో పాటు 8 కంపెనీలు ప్రారంభించామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటిశాఖ మంత్రి కెటిఆర్ నిరంతరం మహబూబ్‌నగర్ గురించే ఆలోచిస్తారని ఎందుకంటే 2009లో మహబూబ్‌నగర్ ఎంపిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నాడని ఆయనకు పాలమూరు జిల్లా వాసుల కష్టాలు తెలుసని అందుకే పాలమూరుపైన ఎక్కువ ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉన్నాయి. కనుక ఇలాంటి కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. 42 వేల మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా విదేశాల నుండి మంత్రి కెటిఆర్ లాంటి కంపెనీలు తీసుకొస్తున్నారని తెలిపారు. మంచితనానికి మారుపేరు పాలమూరు జిల్లా వాసులేనని తెలిపారు. పట్నంలో మాదిరిగానే పల్లెల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని పేదరికం నిర్మూలిస్తామని యువతకు భరోసానిచ్చిన కెటిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. అనంతరం కార్మిక శాఖమంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంచి బంగారు మనసున్న ఎమ్మెల్యే అని దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక నీరు కరెంటు లేని ఊరు లేదని తెలిపారు. దేశంలో దరిద్రమైన పార్టీ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రాన్ని 70 సంవత్సరాలు పరిపాలించి ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని 19 రాష్ట్రాల్లో ఇలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు లేవని కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే కేవలం ముఖ్యమంత్రి కెసిఆర్ వల్లే అయిందని తెలిపారు. దేశంలో వరిసాగులో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిందని ఆ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వస్తుందని తెలిపారు. 70 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని వాళ్లకు ఓటు అడిగే హక్కు కూడా లేదని తెలిపారు. రాత్రి, పగలు కష్టపడే మంత్రి కెటిఆర్ దొరకడం మనకెంతో అదృష్టమని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి మంత్రిలేడని ప్రపంచం పెట్టుబడులు పెట్టడం కోసం తెలంగాణ వైపు చూస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేవలం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్రం ఒకప్పుడు వలసల రాష్ట్రంగా ఉండేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక దేశంలో 15 రాష్ట్రాల నుండి 25 లక్షల మంది తెలంగాణలో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 2014లో ఈఎస్‌జిడి కంపెనీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారని నేడు ఇదే కంపెనీలో రూ. 500ల కోట్లతో కంపెనీ ప్రారంభించడానికి రాష్ట్రఐటిశాఖ మంత్రి కెటిఆర్ వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. మంత్రి కెటిఆర్ 15 రోజుల క్రితం అమెరికా వెళ్లి 43 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారని 24 గంటలు కష్టపడాలని స్ఫూర్తి నింపుతున్నారని, పాలమూరు జిల్లా వలసలు వెళ్లే జిల్లా నుండి పాలమూరు జిల్లాకే వలసలు వచ్చే జిల్లాగా చేశారని తెలిపారు. గత 20 రోజుల క్రితం 9వేల కోట్లతో అమర్ రాజా కంపనీ తీసుకొచ్చారని తెలిపారు. గతంలో కరువు జిల్లాగా ఉండే పాలమూరు జిల్లాను నేడు సస్యశ్యామలం అయిందని ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందని ఆగస్టు వరకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో కొత్తగా రెండు మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారని రెండు మున్సిపాలిటీలకు ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయమని రానున్న ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14కు 14 ఎమ్మెల్యే సీట్లు 2, ఎంపి సీట్లు గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటిశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, గువ్వల బాలరాజు, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ రవినాయక్,ఎస్పీ నరసింహులు, ఎస్‌జిడి ఫార్మా కంపెనీ ఎండి అక్షయ్‌సింగ్, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐటిశాఖ మంత్రి కెటిఆర్

# చెరువులకు జలకళ తీసుకొచ్చాం:ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, జూన్ 08 ప్రభాతవార్త:** చెరువులకు జలకళ తీసుకొచ్చామని, పొలాలను పచ్చగా మార్చి సాగునీటికి పుష్కలమైన నీటిని అందిస్తున్నామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలోని తుర్కకుంట చెరువు కట్టపై సాగునీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ మహిళలు బోనాలతో చెరువు కట్ట వద్దకు చేరుకొని ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. జెడ్పీటీసీ విజితారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుతో రైతులకు అదృష్టం కలిసొచ్చిందని, ఉద్యమ నాయకుడిగా తెలంగాణాను సాధించిన కేసీఆర్ ఇప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధిలో, ప్రజా సంక్షేమంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతున్నారని, మిషన్ కాకతీయతో వేలాది చెరువులను బాగు చేశామని, రెడ్డి రాజులు, కాకతీయుల కాలం నాటి చెరువులను బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పథకంలోకి తీసుకొచ్చిందని, నియోజకవర్గంలోని చెరువుల్లో గతంలో కంటే ప్రస్తుతం రెట్టింపు నీరు నిల్వ ఉందన్నారు. కాల్వలు, చెరువు కట్టల మరమ్మత్తులు తీసుకోవడంతో చెరువుల్లో సమృద్ధిగా నీరు ఉండటంతో చెరువులన్ని జలకళలతో కళకళలాడుతున్నాయి. 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తుండటంతో బోరు బావుల క్రింద సాగు సంబురం మారిందని, వ్యవసాయంలో తెలంగాణ అగ్రగామీగా నిలిచిందన్నారు. అనంతరం రైతులు, మహిళలతో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఈఈ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ సునిత, ఏఈ తిరుపతినాయక్, ఏఓ మంజుల, మత్స్యకార సంఘం జిల్లా డైరెక్టర్ క్యాసరపు వెంకటయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు భారతమ్మ, నాయకులు మల్లయ్య, రంగయ్య, మల్లేష్, వెంకటేష్ ముదిరాజ్, ప్రసాద్, దేవేందర్, శివ, రాము, యాదగిరి, బాబా తదితరులు ఉన్నారు.


తుర్క కుంట చెరువు వద్ద చెరువు పండుగను నిర్వహిస్తున్న దృశ్యం

# మల్లమ్మ కుంటను మింగేస్తున్నారు...

**మొదటి పేజీ తరువాయి భాగం..**

జీవనాధారం పొందేవారని, నేడు కబ్జాల కారణంగా మల్లమ్మ దేవాలయం దూప, దీప నైవేధ్యాలకు నోచుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేటకు చెందిన మురుగునీరంతా మల్లమ్మకుంటలో చేరడం వల్ల దుర్గంధం వెదజల్లుతూ సమీప ప్రాంతాల్లో జీవిస్తున్న ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నారని, కనీసం మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్ నిర్వహించి శుభ్రపర్చాల్సిన బాధ్యత మరిచిపోవడం సిగ్గుచేటుకరమని ఆయన పేర్కొన్నారు. ఎఫ్‌టీఎల్ భూమిని కబ్జా చేసి భవనాలను నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని పలుమార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షకాలంలో మల్లమ్మ కుంట నిండి ఏరులై పారుతూ రహదారిపైకి ప్రవహిస్తుంటే ప్రయాణీకులు, కాలనీ వాసులు నానా ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోవడం లేదన్నారు. మల్లమ్మకుంట వివరాలు కావాలని, మల్లమ్మ కుంటను ఎందుకు శుభ్రపర్చడం లేదని మున్సిపల్ కమిషనర్‌ను అడుగగా మాకు సంబంధం లేదని, ఇరిగేషన్ డిపార్టమెంట్‌ను అడుగాలని సూచించారని, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడగా త్వరలోనే మల్లమ్మకుంటను శుభ్రపరుస్తామని పేర్కొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు మండికారి బాలాజీ, రేణయ్య తదితరులు ఉన్నారు.


చెత్త చెదారంతో నిండిపోయిన మల్లమ్మకుంట

# దశాబ్ది ఉత్సవాలతో ప్రజాధనం దుర్వినియోగం..!

**- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయ**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్8, ప్రభాతవార్త:** మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా సంయుక్త మోర్చాల సమ్మేళనంలో బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమ్మేళనంలో జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఏ విజయ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి మోర్చా కార్యవర్గం మొత్తం కూడా అసెంబ్లీలో మోడీ 9ఏండ్ల పాలనా విషయాలను ప్రజలకు తెలియజేయాలని, వారికి దిశానిర్దేశం చేశారు. కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించడం, ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేయడమే అన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు విసుగ్గుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందన్నారు. మహంకాళి అసెంబ్లీ ఇన్‌చార్జి నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, ప్రదధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, కోశాధికారి పాండురంగారెడ్డి, టౌన్ అధ్యక్షుడు నారాయణ, కిరణ్‌కుమార్‌రెడ్డి, మోర్చాల అధ్యక్షులు కిరణ్‌కుమార్‌రెడ్డి, నయీమ్, ప్రవీణ్, పద్మవేణి, ఎన్‌పీ వెంకటేశం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయ

# గ్రామ సచివాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

◆రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి
◆షాపూర్ నూతన సచివాలయంను ప్రారంభించిన మంత్రి

**ఖిల్లాఘణపురం, జూన్8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాపూర్‌గ్రామ నూతన సచివాలయం గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామ సచివాలయాలకు పెద్దపీట వేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా అవుతున్న సచివాలయాలు ప్రారంభమవుతున్నాయి. అందులో భాగంగా షాపూర్‌లో నూతన సచివాలయం ప్రారంభించుకున్నాం, రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపు మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా మన నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఎంతో అటహాసంగా



సర్పంచ్ బాలాంజనేయులు గౌడ్‌ను సన్మానిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

జరుపుకుంటున్నారని అన్నారు. మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు ఆశీర్వదిస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి పథకాలు పనులు అన్ని శాఖలపై అభివృద్ధి పనులు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని అన్నారు. అనంతరం సర్పంచ్ బాలాంజనేయులు గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం కమలొద్దిన్ పూర్ భగన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అక్కడి నుండి బక్కతండా పెళ్లిలో వధువరులను ఆశీర్వదించి ఘనపురం ఎంపీటీసీ ఆశాజ్యోతి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కృష్ణ నాయక్, జడ్పీటీసీ సామ్య నాయక్, సరనపంచ్ బాలాంజనేయులు గౌడ్, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు వెంకట్రావ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, ఏఈ కబీర్‌దాస్, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొడుగు సత్యం, మాజీ సర్పంచ్ మన్యం గౌడ్, డీఈ మల్లయ్య, ఎంపీడీవో విజయ్ కుమార్, బుచ్చిబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తర్నికల్ తండా అభివృద్ధికి కృషి

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



తర్నికల్‌లో పర్యటిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, జూన్ 08 ప్రభాతవార్త:** తర్నికల్ తండా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తండాలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఆదుకుంటామని, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు నందిస్తానన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన సూచించారు. విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతోముందుకు సాగుతున్నట్లుఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిపేర్కొన్నారు. ప్రజాసమస్యలపై ఎప్పటికి ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాజేష్‌బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 08 ప్రభాతవార్త:** ఈ నెల 10న కోర్టు ప్రాంగణంలో చేపడుతున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జీ డి.రాజేష్‌బాబు రాజేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడ దగిన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, బ్యాంక్ కేసులు, కుటుంబ వివాద కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులతో పాటు చెక్ బౌన్స్ కేసులను కూడా ఈలోక్ అదాలత్‌లో సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవచ్చునన్నారు. అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్తగా వర్కాల శ్రీనివాస్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 08 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయ కర్తగా వర్కాల శ్రీనివాస్‌ను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు నియమించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్‌ను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు. వర్కాల శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతుగా అన్ని రకాల సహాయ సహకారలు అందజేస్తానని తెలిపారు.

## బీసీలోని అన్ని కులాలకు రూ.1లక్ష అందించాలి

**అచ్చంపేట, జూన్ 08 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో రూ.1లక్ష అందిస్తామని, బీసీలోని 4ఉప కులాలకు మాత్రమే అందిస్తామని ప్రసంగించడం సిగ్గుచేటుకరమని కౌన్సిలర్ గౌరి శంకర్ అన్నారు. రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు గడుస్తున్న బీసీలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలపై కపట ప్రేమ చూపించి బీసీలను ఓటు యంత్రాలులుగానే చూస్తున్నారని, ఎన్నికల సమయంలో కోడికి గింజలుచల్లినట్లుగా కేవలంకొన్ని కులాలకు మాత్రమే రూ.1 లక్ష మంజూరు చేస్తామని పేర్కొనడమేమిటని ఆయన ప్రశ్నించారు. బీసీ కులాల్లోనిఅన్ని కులాలకు రూ.1లక్ష అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ సంక్షేమ సంబరాలను విజయవంతం చేద్దాం

**ఖిల్లాఘణపురం, జూన్8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత సముదాయం కలెక్టర్ కారానయంలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభి వృద్ధి శాఖ



మాట్లాడుతున్న రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్

ఆధ్వర్యంలో తెలంగాణ సంక్షేమ సంబరాలు ఘనంగా నిర్వహించ నున్నారు అని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ...సంక్షేమ సంబరాలు ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని బీసీ కులాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు కావునా జిల్లాలోని 14 మండల రజకులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లాలోని 14 మండలాల రజకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి , జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిజయ్, రాములు, శ్రీనివాసులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయాన్ని కూల్చిన ఇసుక టిప్పర్

**కోయిల్‌కొండ, జూన్ 08 ప్రభాతవార్త:** చీకట్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కొంత మంది ఇసుక బకాసురులు గుళ్ళ, గోపురాలు అని చూడకుండా అతివేగంతో వెళ్లడంతో దేవాలయాలు కూల్చివేతకు గురవుతున్న సంఘటన మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఎలాంటి ఇసుక అనుమతులు లేకుండా నంబర్ లేని ఓ టిప్పర్ చీకట్లో అక్రమ ఇసుక రవాణా చేయడం వల్ల కోయిల్‌కొండ మండల కేంద్రానికి అతి సమీపంలో గల మైసమ్మ దేవాలయాన్ని ఢీకొట్టడంతో మైసమ్మ దేవాలయం పూర్తిగా నేలమట్టం అయింది. ఈ వాహనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



ఇసుక టిప్పర్ మైసమ్మ దేవాలయాన్ని కూల్చిన దృశ్యం

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**వనపర్తి టౌన్, జూన్8, ప్రభాతవార్త:** రైతాంగం పండించిన 14 పంటలకు మద్దతు పెంచుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆమోదం వ్యక్తం చేసిన సందర్భంగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వరి పంట క్వింటాల్‌కు రూ.143, వేరుశనగ క్వింటాల్‌కు రూ.527 పెంచడాన్ని హర్షం వ్యక్తం చేస్తు జిల్లా బీజేపీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ అధ్యక్షతన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ దేశంలోని రైతులు ఆర్ధికంగా ఎదగాలని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి సంవత్సరం మద్దతు ధర పెంచుతూ వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఎంతగానో కష్ట సమయాలలో ఉపయోగపడే ఫసల్ భీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని అమలు చేయడం లేదని, పంటలు నష్టపోయినపునపడు రైతాంగానికి ఉపయోగపడే అప్పులపాలు కాకుండా ఈ పథకం ఉపయోగపడుతుందని



నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ బీజేపీ కో కన్వీనర్ జింకల కృష్ణయ్య , అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ అధికార ప్రతినిధి బచ్చు రాము, అసెంబ్లీ బీజేపీ కో కన్వీనర్ ప్రవీణ్ దళిత మోర్చా జిల్లా బీజేపీ అధ్యక్షుడు కుమార్, బీజేపీ యువమోర్చా నాయకులు నందిమల్ల రవి, ఐటీ సెల్ బీజేపీ జిల్లా కన్వీనర్ విజయసాగర్, సోషల్ మీడియా ఇంచార్జీ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మంత్రి

**చిన్నంబావి, జూన్8, ప్రభాతవార్త:** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన కంది కళావతి చిన్న మద్దిలేటి దంపతుల ఆహ్వానం మేరకు ఇంటి దగ్గర జరిగిన వారి కుమారుడు నరేష్ యాదవ్, సుజాత ల వివాహ వేడుకల్లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, కొత్త కళ్యాణ్ కుమార్‌రావులు నూతన దంపతులను ఆశీర్వదించారు. పెద్దగడ గ్రామంలో బడికెల సంగమ్మ పెద్ద బొక్కలయ్య దంపతుల ఆహ్వానం మేరకు ఇంటి దగ్గర జరిగిన బడికెల సాయి శంకర్ భువనేశ్వరి ల వివాహ వేడుకల్లో పాల్గొని మాజీ మంత్రి జూపల్లి వధువరులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న సుంకులమ్మ విగ్రహ ప్రతిష్టాపన, బొడ్రాళ్ల పండుగ కార్య క్రమంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని సుంకులమ్మ తల్లి ఆశీస్సులతో ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి గ్రామ సర్పంచ్ రంజిత్‌కుమార్, రామం చంద్రారెడ్డి, కృష్ణ ప్రసాద్‌యాదవ్, బీచుపల్లి యాదవ్, సురేందర్ సింగ్, మాస్టర్



బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి జూపల్లి

వెంకటేష్, ఆకులనారాయణ, ఉసేన్‌రెడ్డి, బాలు యాదవ్, వడ్డెమాన్ బిచ్చన్న, సుదర్శన్‌రెడ్డి, కంది మద్దిలేటి, మహేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఊరూరా చెరువుల పండగ

**కోయిల్‌కొండ, జూన్ 08 ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కోయిల్‌కొండ మండలంలో ఊరూరా చెరువుల పండగను ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండలంలోని దమాయపల్లి గ్రామంలో నిర్వహించిన చెరువుల పండగ కార్యక్రమానికి నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని చెరువు కట్ట దగ్గర గల అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శశికళ భీమ్‌రెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కె.మనుమంతు, గార్లపాడు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఎంపిటిసి విజయలక్ష్మి, మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లక్కి లక్ష్మినారాయణగౌడ్, దమాయపల్లి గ్రామ పంచాయతీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

కార్యదర్శి చైతన్య, గార్లపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి రజిత, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం
● బిటి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇటిక్యాల, జూన్ 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేసిందని అలాగే గ్రామాలలో సంక్షేమ పథకాలను కూడా పేద ప్రజలకు అందించి అండగా నిలుస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. గురువారం మండల పరిధిలోని చాగాపురం గ్రామం నుండి శాబాద గ్రామం వరకు 2 కి.మీ. మేర 1 కోటి 5 లక్షల రూపాయలతో చేపట్టే బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే అబ్రహం బిటి వేసే పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 ఏళ్లలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో 70 ఏళ్ల సీమాంధ్ర ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను 9ఏళ్ల కాలంలో కెసిఆర్ అన్ని విధాలుగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాల పంపిణీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలు, కాలువలు నిర్మాణం, ఎత్తిపోతల పథకాలు, కాలువల నిర్మాణం, మిషన్ కాకతీయ పథకాల ద్వారా చెరువుల ఏర్పాటు, విద్య, వైద్యం, రహదారుల అభివృద్ధి, కొత్త పంచాయతీలకు భవనాలు, ఇంటింటికి తాగునీరు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, అదేవిధంగా రైతులకు రైతుబంధు, రైతుభీమా, గ్రామాలలోని అర్హులైన వారికి అనేక రకాల సంక్షేమ పథకాలు అందించిన రాష్ట్రం దేశం



బిటి వేసే పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

లో ఎక్కడా లేదన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశంతో రాజకీయంగా ప్రముఖ పాత్ర పోషిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహంను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి తిరుపతరెడ్డి, గుత్తేదారుడు రవికుమార్, పంచాయతీరాజ్ ఏఈపాండురంగారావు, నాయకులు పరమేష్‌గౌడ్, వెంకటన్న, దావీదు, ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై

## ఛలో పాలమూరు ఉమ్మడి జిల్లా సభను జయప్రదం చేయాలి

- ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందె కార్తిక్ మాదిగ

**వనపర్తి టౌన్, జూన్8, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఛలో పాలమూరు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తిక్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 12న రాయల్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశ కరపత్రాలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తిక్ మాదిగ



ఛలో పాలమూరు కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందె కార్తిక్ మాదిగ

మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే బీజేపీ వర్గీకరణ చేస్తామని చెప్పి నేటికీ 1000 రోజులు గడిచినా కూడా చేయలేదు అని, మరో పోరాటానికి సన్నదం చేయడం కోసం మాదిగలు నిర్మాణాత్మకంగా ఎదగాలని, వచ్చే ఎన్నికల్లో మాదిగ, ఉప కుమాలు ఓట్ల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. అందులో భాగంగానే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాదిగల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 12న మహబూబ్ నగర్ కొత్త బస్టాండ్ పక్కన ఎల్లమ్మ గుడి పక్కన జడ్పీ మైదానంలో సాయంత్రం నాలుగు గంటలకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి మహబూబ్ నగర్ పరిధిలోని నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్, వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఉమ్మడి మహబూబ్ నగర్ కోఆర్డినేటర్ టైగర్ జంగయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము చెన్నయ్య, ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా నాయకులు ఎడవల్లి భాస్కర్, బీజేహెచ్‌పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముత్యమన్న, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జీ టైగర్ రాజు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేంద్రం, మొలకలపల్లి పరుశరాముడు, రాహుల్, ఎంఎస్ఎఫ్ నాయకులు ప్రసాద్, మాదిగ, గట్టు స్వామి, ఎంఎస్పి నాయకులు కొమ్ము బాలకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్లు వర్ధిల్లండి

- నూతన వధువరులను ఆశీర్వదించిన ఎంపీపీ మేఘారెడ్డి



ఘణపురం, నెలబండతాండలో నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్8, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లో గురువారం జరిగిన వివాహ వేడుకలకు వనపర్తి భవిష్యత్ నాయకుడు పెద్దమందడిఎంపీపీ మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువరులపై అక్షింతలు వేసి నిండు నూరేళ్లు అన్యోన్యంగా వర్ధిల్లాలని, సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని నూతన వధువరులను ఆయన దీవించారు. జల్లాఘణపురం మండలం ఈర్లతండా పరిధిలోని నెలబండతాండలో సబావత్ దశరథ్ వివాహానికి హాజరయ్యారు. అనంతరం పామిరెడ్డిపల్లి గ్రామంలోని తిరుపతయ్య లక్ష్మి దంపతుల కుమారుడు మదిర సురేష్ వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణమున్సిపాలిటీ పరిధిలోని జి.నాగన్న కుమారుడు రాజేష్ కుమార్ వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఎంపీపీ మేఘారెడ్డి వెంట కౌన్సిలర్ బ్రహ్మాచారి, లక్కాకుల సతీష్‌కుమార్, మనిగిల్ల తిరుపతిరెడ్డి, మనిగిల్ల వెంకటయ్య, తిరుపతయ్య, వాకిటి బాలరాజు, నందిపేటతిరుపతయ్య యాదవ్, శ్రీకాంత్, వెంకటేష్, శివ, టీఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## మద్దిరాల రవీందర్‌రెడ్డి మృతి పట్ల నివాళులర్పించిన ఎంపీపీ మేఘారెడ్డి



రవీందర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి, జూన్8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనిగిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల రవీందర్‌రెడ్డి ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందాడు. గురువారం మనిగిల్ల గ్రామంలో రవీందర్‌రెడ్డి దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మేఘారెడ్డి హాజరై రవీందర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చాలా కాలంగా మనిగిల్ల గ్రామానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎంపీపీ వెంట కౌన్సిలర్ బ్రహ్మాచారి, ఎల్.సతీష్ కుమార్, తిరుపతిరెడ్డి, తెలుగు వెంకటయ్య, తిరుపతయ్య, వాకిటి బాలరాజు, శ్రీకాంత్, శివ, వెంకటేష్, నందిపేట తిరుపతయ్య యాదవ్, తదితరులు ఉన్నారు.

## మనిగిల్లలో టీఎంఆర్ ఆర్థిక సాయం



**పెద్దమందడి, జూన్8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనిగిల్ల గ్రామానికి చెందిన బోయిని చంద్రయ్య ఇటీవల అకస్మికంగా మృతి చెందాడు. బోయి ని చంద్రయ్య పేదరికం గురించి ఎంపీపీ మేఘారెడ్డికి గ్రామ టీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు వివరించడంతో తక్షణమే స్పందించిన ఎంపీపీ మేఘారెడ్డి బోయిని చంద్రయ్య కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం పంపించారు. ఈ ఆర్థిక సాయం గ్రామానికి చెందిన టీఎంఆర్ యువసేన నాయకులు నీరడి తిరుపతిరెడ్డి, సుంచరమోని వెంకటయ్య, వాకి టి బాలరాజు, బోడి కృష్ణ, బోడి బాలపీరు, శివ యాదవ్, ముప్పూరి సురేష్, కావలి మన్యం, రామచంద్రయ్యగౌడ్, వడ్డె వెంకటేష్, రాఘవేందర్, తదితరులు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మక్తల్, జూన్ 08 ప్రభాతవార్త:** సియుపిఎస్ పాఠశాలలో 1996, 97 సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసుకున్న ఏడవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకొని వారి గౌరవ ఉపాధ్యాయులు భీమాచారి, అరుణ టీచర్, గురు రాజారావులను సన్మానించుకుని వారి బోధనలో వారు నేర్పిన విద్యా బుద్ధులను స్మరించుకుని భవిష్యత్తులో పాఠశాల బాగోగులకు తమవంతు సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో మల్లేష్, ఆనంద్, నాగరాజు, నరసింహులు, హర్షవర్ధన్‌రెడ్డి, శివ శంకర్, కురుమూర్తి, వెంకటేష్, వాబయ్య, నీలినాగరాజు, అశోక్, సిద్రాములు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో పెట్రోల్‌బంకు ప్రారంభం



**దేవరకద్ర, జూన్ 08 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం నూతన కౌకుంట్లలో పెట్రోల్ బంకును ప్రారంభించారు. స్థానిక మాజీ ఉపసర్పంచ్ కుమారుడు ధర్మతేజకు చెందిన ఈ పెట్రోల్‌బంకును సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీటీసీ కిష్టన్న, వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నీలి నరసింహ్మలు, గుబ్బరాముశెట్టి, నాగయ్యశెట్టి, నీలి అంజనేయులు, బడుగుల రాజు, శివకుమార్, సంతోష్, పరశురామ్‌ల తో పాటు మండల నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి

**వెల్దండ, జూన్ 08 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను వెల్దండ మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా పనిచేసే ప్రతి జర్నలిస్ట్‌కు ఇండ్ల స్థలాలు అందించి తోడ్పాటునందిస్తానన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తిర్మన్‌దాసు నాగరాజుగౌడ్, క్లబ్ సభ్యులు కరుణాకర్‌గౌడ్, మిర్యాలరాజయ్య, శ్రీనివాస్, వెల్దండ రామ కృష్ణచారి, మల్లేష్, వసంతపు రవీందర్‌యాదవ్, శ్రీను, శ్రీశైలం ఉన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో
# రైతుల ఖాతాల్లో భూ నష్ట పరిహారం జమ

-సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న సంజీవ్‌కుమార్‌యాదవ్

**వెల్దండ, జూన్ 08 ప్రభాతవార్త:** కేఎల్ఐ డీ82 కాల్వల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతుల కోసం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని గురువారం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయించారని సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజీవ్ కుమార్‌యాదవ్‌మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారని, గురువారం జడ్చర్ల పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్‌ను కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి నష్ట పరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరడంతో స్పందించిన మంత్రి కేటీఆర్ ఆర్థిక శాఖ ముఖ కార్యదర్శి రామకృష్ణరెడ్డితో మాట్లాడి గంటల వ్యవధిలోనే నష్ట పరిహారం జమయ్యే విధంగా కృషి చేశారన్నారు. రైతులకు నష్ట పరిహారం అందించడంలో ఎమ్మెల్సీ కీలక పాత్ర పోషించారని, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గత నెలలో గోకారం-చంద్రాయన్‌పల్లి పర్యటన సందర్భంగా జరిగిన సంఘటన రాజకీయం చేయడానికి కాదని, ప్రజల పక్షాన పరిశీలించడానికి వచ్చామని, మా మీద కేసులు బనాయించారని, అలాంటి కేసులకు భయపడేది లేదని, పనిచేసే నాయకుల వెంట ఎల్లప్పుడు ఉంటామన్నారు. కార్యక్రమంలో జక్కుల చిన్నజంగయ్యయాదవ్, రాంకోటి, మల్లేష్, శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## వెల్దండ మండల తహసీల్దార్‌గా రవికుమార్ నియామకం

**వెల్దండ, జూన్ 08 ప్రభాతవార్త:** తహసీల్దార్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో కలెక్టరేట్ కార్యాలయంలో సీ సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న రవికుమార్ వెల్దండ మండల తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు జారీ కావడంతో తహసీల్దార్ల స్థాన బదిలీలయ్యాయి.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి, జూన్ 08 ప్రభాతవార్త:** బిజినపల్లి మండల పరిధిలోని గుడ్లనర్వ గ్రామంలో చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... గ్రామానికి చెందిన బాలస్వామి (45) గ్రామ సమీపంలోని రామసముద్రం చెరువులో పడి గల్లంతు కావడంతో గమనించిన స్థానికులు జిల్లా కేంద్రంలోని ఫైర్ సిబ్బందికి సమాచారమందించారు. విషయం తెలుసుకున్న ఫైర్ అధికారి కృష్ణమూర్తి, సిబ్బంది కురుమూర్తి, గోవిందు, వీణారెడ్డి, రంగస్వామి, జగన్మోహన్‌లు సంఘటన స్థలానికి చేరుకొని గంటకు పైగా కష్టపడి చెరువులో పడి బాలస్వామిని బయటకు తీశారు. అప్పటికే బాలస్వామి మృతి చెందాడు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

## అడ్వాన్స్‌డ్ మౌంటెనింగ్ (పర్వతారోహణ) శిబిరానికి ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థి

**వనపర్తి టౌన్, జూన్8, ప్రభాతవార్త:** వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న అజయ్ జాతీయ స్థాయిలో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరుగుతున్న అడ్వాన్స్‌డ్ మౌంటెనింగ్ శిబిరానికి ఎంపికయ్యాడు. 8వ తెలంగాణ బెటాలియన్ అధికారులు ఎన్‌సీసీ శిక్షణలో భాగంగా ఎంపిక చేయగా తదుపరి ఎంపికలో అడ్వాన్స్‌డ్ మౌంటెనింగ్ శిబిరానికి ఎంపికయ్యాడు. ఈ శిబిరం జూన్ 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు కొనసాగనుందని, ఎంపికైన విద్యార్థికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్ , అధ్యాపక బృందం అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... ఎన్‌సీసీ లో భాగంగా ఇలాంటి జాతీయ స్థాయి శిబిరానికి ఎంపిక అయితే దేశభక్తి , ధైర్య సాహసాలు, ఆత్మ విశ్వాసంనాయకత్వ లక్షణాలు బాగా అలవాటు పడతాయని, ఎన్‌సీసీ విద్యార్థులందరూ గొప్ప మానవ వనరులుగా తయారై దేశ సేవకు అంకితం అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, సురేందర్‌రెడ్డి, రమా ఓబులేసు, దాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ గర్భగుడికి 23 కేజీల వెండి బహూకరణ

**ఇటిక్యాల, జూన్ 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బట్లదిన్నె గ్రామానికి చెందిన గజేంద్రరెడ్డి దంపతులు మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంజనేయస్వామి ఆలయ ఈఓ ఉమారాణి, అర్చకులు మారుతి ఆచార్యులకు 23 కేజీల వెండిని మొక్కుబడిలో భాగంగా బహూకరించారు. ఈ సందర్భంగా బహూకరించిన వెండితో ఆంజనేయస్వామి ఆలయ గర్భగుడి ముఖద్వారంకు ఇరువైపుల వెండిని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గజేంద్రరెడ్డి దంపతులు గురువారం ఆలయంలో పూజలు

## కెసిఆర్ సభకు భారీగా తరలండి

**ధరూర్, జూన్ 08 ప్రభాతవార్త:** స్థానిక గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 12న జరగబోయే కెసిఆర్ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని ధరూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్‌కుమార్, ధరూర్ వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, జంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ర్యాలంపాడు, మార్లబీడు, చెన్నరెడ్డిపల్లి, ఓబులోనిపల్లి, బురెడ్డిపల్లి, మన్నపూరం గ్రామాలలో పర్యటించి గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వ చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కెసిఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, అన్నిగ్రామాల సర్పంచ్‌లుతిమ్మప్ప, శ్రీరాములు, నాగన్న, విజయ్‌రెడ్డి, దర్సెల్లి, రఘు, రాజశేఖర్, తిమ్మరెడ్డి, రంగస్వామి, రఫీఅన్ని గ్రామాల తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ

**అడ్డాకుల, జూన్8, ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలోని నరేష్ యాద్ భారాస పార్టీ కార్యకర్త నూతన గృహ ప్రవేశంలో అడ్డాకుల మండల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజాగోరి, గ్రామ రైతు కోఆర్డినేటర్ బొడ్డు రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండగ

**ధరూర్, జూన్ 08 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండగ సాంస్కృతిక హెల చెరువు కట్టలపై భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోబతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నాడు ఎండిపోయిన చెరువులు నేడు నిండు కుండల్లా చెరువులు నిండాయని నాటి పాలకుల నిర్లక్ష్యంతో గొలుసుకట్టు వ్యవస్థ ఛిన్నాభిన్నం నేడు సీఎం కెసిఆర్ చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువుల పునర్జీవం అందుకే మన మిషన్ కాకతీయ దేశానికే ఆదర్శం అయిందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగన్న, పంచాయతీ కార్యదర్శి జీసన్, మాజీ ఎంపిటిసి భీమ్‌రెడ్డి, వీరేష్, గోవిందు, మల్లన్న, పెద్ద గోవిందు, జాఫర్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రారంభమైన మృగశిర కార్తె



- ముగిసిన రోహిణి కార్తె
- నాటుకోళ్లు, చేపలను ఆరగించిన ప్రజలు
- వాతావరణం చల్లబడడానికి మృగశిరకార్తె దోహదం

**దేవరకద్ర, జూన్08 ప్రభాతవార్త:** మృగశిరకార్తె గురువారం నుండి ప్రారంభమైంది. దీంతో ఇదివరకు రోలు పగిలే ఎండలను మోసుకొచ్చిన రోహిణి కార్తె ముగిసింది. అయితే చల్లపరిచే మృగశిర కార్తె ప్రారంభం కావడంతో ఒకసారిగా వాతావరణం చల్లబడుతుంది. మృగశిర కార్తె రోజు నాటుకోళ్లు, చేపలు తినడం అనాదిగా ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే కార్తెప్రారంభం రోజుప్రజలు వాటిని ఆనందోత్సాహాల మధ్య ఆరగించారు.

**మృగశిర కార్తె అంటే..:** అశ్విని మొదలుకొని రేవతి వరకు మనకున్న 27 నక్షత్రాలలో సూర్యుడు ప్రవేశం ఆధారంగా కార్తెల నిర్ణయం జరుగుతుంది. భారతీయ జ్యోతిష్య సంప్రదాయం ప్రకారం ఒక్కో కార్తెలో ఒక్క విధంగా ప్రకృతిలో మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ క్రమంలో సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించినప్పటి నుండి నైరుతిచ్చిపవనాలు వస్తాయి. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడటం వల్ల ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకునే నేపథ్యంలో అనేక రకాల చెడు సూక్ష్మక్రిములు వంటివి పునరుత్పత్తి అవుతాయి. మానవునిలో రోగనిరోధకశక్తి తగ్గి జ్వరం, దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులు వస్తాయి. మృగశిర కార్తెలో చేపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చంటారు. ఇది శాస్త్రీయంగా కూడా నిరూపించబడింది. చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు, ఆస్తమా, మధుమేహ వ్యాధి ఉన్నవారు. గర్భిణులు ఈ సమయంలో చేపలు ఇంటే ఎంతో ప్రయోజనం ఉంటుందంటారు. ఈ నేపథ్యంలో మనిషి శరీరంలో మార్పులు జరిగి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. గుండె జబ్బులు, ఆస్తమా తదితరఅనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. వీటన్నింటికి అడ్డుకటట వేయాలంటే చేపలు తినాల్సిందే...



దేవరకద్రలో విక్రయానికి సిద్ధంగా ఉన్న చేపలు

**అసలు మృగశిర కార్తెకి ఉన్న సంబంధం ఏమిటి?:** వ్యాధుల నియంత్రణకు చేపలు మృగశిరకార్తె రోజున చేపలు ఎందుకు తింటారో తెలుసా.. రోకండ్లను సైతం పగలకొట్టే ఎండలు తగ్గిపోతాయి. వర్షాలు మొదలవుతాయి. 15 రోజులపాటు ఈ కార్తె ఉంటుంది. మృగశిర కార్తెలో చేపలు తినడాన్ని మన పూర్వీకుల నుంచి అనాదిగా ఈ ఆచారం వస్తుంది. ఎండాకాలం తర్వాత వాతావరణం చల్లబడడంతో మన శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఈ క్రమంలో వేడి ఉండేందుకు చేపలను తింటారు. దీనివల్ల గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది. ఇదేగాక ఈ సీజన్‌లో చాలామందికి జీర్ణశక్తితో పాటు రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. జ్వరం, దగ్గుబారినపడతారు. ఇలాంటి వాటినుండి గట్టెక్కాలంటే చేపలు తినాలంటారు. పూర్వీకులు శాఖాపరమైన ఇంగువను బెల్లంలో కలుపుకొని ఉండలు ఉండలుగా చేసుకుని తినేవారు. మాంసాహారులైతే చేపలను ఇంగువలో చింతచిగురులో పెట్టుకుని తినేవారు. ఈ రోజే ఏ ఇంట్లో చూసినా చేపల పులుసే చేపల కూర వంటకాలు కనిపిస్తుంటాయి. చేపలను ఫ్రై చేసుకునో పులుసు రూపంలోనైనా ఖచ్చితంగా తింటుంటారు. పంచాంగం ప్రకారం ఆరుద్ర నక్షత్రంలో సూర్యుడు ప్రవేశించే సమయంలో తిథి, వార, నక్షత్ర, యోగ, కారణాలు, శకునాలు తదితర అంశాల ఆధారంగా చేసుకుని ఈ సంవత్సరం యొక్క వర్షాన్ని నిర్ణయించడం జరుగుతుంది. ఈ విధంగా వ్యవసాయదారులకు నిత్య జీవనోపాయగా ఈ వ్యవసాయపనులకు మార్గదర్శకంగా ఈ కార్తెలు ఉపయోగపడుతున్నాయి.

**పురాణ గాథల ప్రకారం:** మృగశిరను కలిగిన మృగవధుడు అనే వృత్తాసురుడు వర ప్రభావంచే పశువులను, పంటలను హరించి వేయడం, ప్రకృతి భీభత్సాలను సృష్టించడం, వర్షాలకు అడ్డుపడడం జరుగుతూ ఉండేది. ఇతను చనిపోకుండా అనేక వరాలు కలిగి ఉండడం చేత ఇంద్రుడు సముద్ర అలల నుండి వచ్చే నురుగును ఆయుధంగా చేసి చంపేసి నాడంటారు.

**ప్రకృతి మార్పు ప్రభావం:** ఈకథ ఆధారంగా ఖగోళంలో ఇంద్ర నక్షత్రమైన జేష్ఠాకు మృగశిరకు 180 డిగ్రీల దూరంలో ఉండడం వలన తూర్పు ఆకాశంలో ఇంద్రనక్షత్రం ఉదయించగానే వృత్తాసుర నక్షత్రం అస్తమిస్తుంటుంది. ఇక్కడ నురుగు అనేది రుతుపవనాలకు, వర్షాలకు సూచన. ఇంద్ర నక్షత్రమైన జ్యష్ఠ ఉదయించినప్పుడు సూర్యుడు మృగశిరలోకి ప్రవేశించడం వలన మృగశిర కార్తె ప్రవేశిస్తుంది.

**చేపలలో పోషకాలు:** చేపలలో ఎన్నో పోషకాలు ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు, చేపలలో అనేకమైన మాంసాకృతులతో పాటు శరీరానికి మేలు చేసే గుణాలుఎన్నో ఉన్నాయి. కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, కాపర్, జింక్ వంటి ఖనిజ పోకాలు ఎన్నో లభిస్తాయి. చేపలు కొవ్వులు చాలా సులభంగా జీర్ణమ శక్తినందిస్తాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరైనా చేపలను తినవచ్చు. చేపల్లో ఉన్న కొవ్వు మన శరీరంలో రక్త పీడనంపై మంచి ప్రభావం చూపుతాయి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలలో డిహెచ్ఏ, ఈపీఏ వంటివి కంటి చూపునకు ఎంతో మేలు చేస్తాయి. అలాగే జ్ఞాపకశక్తిని కూడా పెంచుతాయి. చేపల్లో ఉండే బి 12 విటమిన్ రైబో ఫ్లవిన్, నియోసిన్, బయోటిక్, థయామిన్ తదితర విటమిన్లు లభిస్తాయి. సముద్ర చేపల కాలేయంలో విటమిన్ ఎ, డి, ఈ వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి.

# నూతన సమీకృత భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, జూన్08 ప్రభాతవార్త:** జిల్లాలో రూ. 52 కోట్ల నిధులతో నిర్మించిన సమీకృత భవన సముదాయ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులందరితో కలిసి నూతన సమీకృత భవనాన్ని పరిశీలించి అన్నివిభాగాలను తనిఖీ చేసి పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 12న నూతన సమీకృత భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నందున సమావేశము హాలు, కలెక్టర్ చాంబర్, ముఖ్యమంనరతి అధికారులతో మాట్లాడే కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాట్లు యాంటి రూమ్ అన్ని కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, కలెక్టర్ చాంబర్‌లో ఇతర ముఖ్య విభాగాలలో పూజా కార్యక్రమాలకు, శిలాఫలకాలు ఏర్పాటు స్వాగత ఏర్పాట్లు నిర్వహించడానికి పూర్తి చేయాలన్నారు. భవనం లోపల రావడానికి రెడ్, గ్రీన్ కార్పెట్లు వేయాలని, మిని ప్లాంటేషన్ చేయాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఐడిఓసి భవనానికి ఇరు పక్కల ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ చాంబర్‌లో కూర్చోవడానికి వీలుగా



నూతన సమీకృత భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రికార్డు రూమ్ నందు ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రెస్‌కు ఏర్పాటు చేయాలని, డిపిఆర్ఓను ఆదేశించారు. అలాగే భోజన ఏర్పాట్లు, తాగునీరు తదితర పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని ఎస్పీ సృజనతో కలిసి పరిశీలించారు. అలాగే హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాములు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం

- అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం

**ఇటిక్యాల, జూన్ 08 ప్రభాతవార్త:** స్వరాష్ట్ర తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు నీరు పారించి నిండు కుండల్లా మార్చి కరువును దూరం చేసిన కారణజన్ముడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని అలంపూర్ ఎమ్మెల్యే అన్నారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువుల పండగ నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించగా ఆదేశాల మేరకు సర్పంచ్ నాగేశ్వరి శివుడు ఆధ్వర్యంలో చెరువుల పండగ ఏర్పాటు చేయగా గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ముఖ్య అతిథిగా రాగా ఎమ్మెల్యేకు మహిళలు బతుకమ్మ, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ కాకతీయ పథకం కింద పూడుకుపోయిన చెరువులను తవ్వి వాటికి పూర్వ వైభవం తీసుకొచ్చి చెరువులద్వారా రైతులు రెండు పంటలు పండిస్తున్నారని రాష్ట్రంలో ప్రభుత్వం 46 వేల చెరువులకు పూర్వ వైభవం తీసుకొచ్చి ఆధునిక కాకతీయుడిగా ముఖ్యమంత్రి నిలిచారని కరువును దూరం చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు.



తిమ్మాపురంలో చెరువుల వద్ద బోనాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు

అదే విధంగా కొండేరు గ్రామంలో సర్పంచ్ ఈరన్న, చెరువుల పండగ సందర్భంగా ఎంపిడిఓ రాఘవ, ఎంపిఓ భాస్కర్ యాదవ్, స్థానిక కార్యదర్శి మస్తాన్ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని కొనసాగించారు. ఈ సందర్భంగా చెరువుల వద్ద రైతులతో కలిసి భోజనాలు ఆరగించారు. కార్యక్రమంలో నాయకులు డా. అజయ్, సర్పంచ్‌లు నాగేశ్వరి, శివుడు, సర్పంచ్ ఈరన్న, నీటి పారుదల శాఖ ప్రత్యేక అధికారి ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి, ఏఈ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండుగ

**శ్రీరంగాపురం, జూన్8, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామ పంచా యతీలు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మండ లంలోని చెరువులు ఉన్న ప్రతి గ్రామంలో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. చెరువుల పండుగలో భాగంగా పాత గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి రంగ సముద్రం చెరువు వరకు డప్పు చప్పులు, కోలాటాలు వేస్తు, మహిళలు బతుకమ్మ , బోనాలు ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు. రంగ సముద్రం చెరువు కట్టపై ఏర్పాటు చేసి సభ ప్రాంగణాన్ని ముగులు, తోరణాలతో అలంకరించడం జరిగింది. చెరువులో నీటికి పూజ చేసి ఆ తరువాత చెరువు కట్టపైనే వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ, కోలాటాలు నిర్వహించారు. గోరేటి వెంకన్న రాసిన చెరువోయి మా ఊరి చెరువు తదితర పాటలను ప్రజలకు వినిపించారు. ఎంపీపీ గాయత్రి పృథ్వీరాజ్ , సర్పంచ్ వినీల రాణి కురుమయ్యలు మాట్లాడుతూ.. తెలంగాణరాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి కేసీ ఆర్ పిలుపు మేరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను మండలంలోని ప్రజలు ఎంతో అట్టహాసంగా జరుపుకుంటున్నారని అన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణ తో చెరువుల కింద ఆయకట్టుకు సాగు నీరు సమృద్ధిగా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నిశిత, ఎంపీడీవో ప్రసన్నకుమారి, తహసీల్దార్ మురళి గౌడ్, అంగన్వాడీ టీచర్‌లు , కో ఆప్షన్ ఆరిఫ్, ఉప సర్పంచ్ చీర్ల శివ సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, ఆశాకార్యకర్తలు గ్రామ పంచాయతీల సిబ్బంది, ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**వనపర్తి టౌన్, జూన్8, ప్రభాత వార్త:** వనపర్తి పట్టణానికి చెందిన 15వ, 22వ వార్డు బీఆర్ఎస్ పార్టీ యువకులు 31 మంది రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉండడానికి కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తేవడానికి , వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని, మాజీ మంత్రి చిన్నారెడ్డి నాయకత్వం బలపరచడానికి వనపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్షయ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఇర్ఫాన్, అప్రోజ్, అసన్, మోసిన్, హుస్సేన్, ఆరిఫ్, ముంతాజ్, షకీల్, షబ్బీర్, నజీర్, లక్ష్మణ్, యాదగిరి, మన్సూర్, యాసిన్, హాజీ, విజయ రాములు, హసన్, శేఖర్, అంజి, నజీర్ బాబా, సోహల్రా, రాకేష్ ,సంతోష్, వెంకటేష్, రికేష్, సలీం, శివా, శ్రీకాంత్, చింటు, రఘులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు , మద్రికుంట మాజీ సర్పంచ్ జనార్ధన్, గొర్ల జాను మెంటపల్లి రాముల , ఎల్లయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ చెరువులు జీవన వనరులు



**చిన్నచింతకుంట, జూన్ 08 ప్రభాతవార్త:** గ్రామీణ చెరువులు జీవన వనరులుగా మార్చుకోవాలని మండల స్పెషల్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ సువర్ణరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు బతుకమ్మలతో ఊరేగింపుగా బయలుదేరి చెరువుకట్ట వద్ద నరగామ దేవతలకు ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మిషన్ కాకతీయ కింద చెరువులను పూడికతీతతో పాటు గొలుసు కట్టు కాలువల ద్వారా చెరువు కింద ఆయకట్టుకు సాగులోకి తీసుకొచ్చారని ఆయా గ్రామాల సర్పంచ్‌లు తెలిపారు. మహిళలు బతుకమ్మల ముందు బొడ్డెమ్మలు వేస్తూసంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## శివాలయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న బిచాలి మఠంస్వామి

**అయిజ, జూన్ 08 ప్రభాతవార్త :** అయిజ పట్టణంలో పాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లేదారిలో ఉన్న శ్రీశ్రీ ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన శివాలయం శివలింగం నంది విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ షట్‌బ్రాహ్మ వీరభద్ర శివాచార్య బిచాలి మఠంస్వామి పాల్గొని శివలింగం నంది విగ్రహాలను ప్రతిష్టాపన చేశారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఘనంగా పూజలు నిర్వహించారు. అంతకుముందు దేవస్థాన కమిటి సభ్యులందరు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మహిళలు పుర ప్రముఖులందరు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండగ

**లింగాల, జూన్ 08 ప్రభాతవార్త :** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కొత్తకుంటపల్లి, కోమటికుంట, లింగాల తదితర గ్రామాలలో గురువారం చెరువుల పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలను అందంగా అలంకరించి తలపై ఎత్తుకుని గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీగా వచ్చి గ్రామ సమీపంలోని చెంతల్ చెరువు కట్టపై ఉన్న మైసమ్మ వద్దకు చేరుకుని మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్వతాలు, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజ్‌గౌడ్, ఉపసర్పంచ్ కురుమయ్య, పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు ఏదుల శ్రీను, సొడమౌని అభి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగునీరు, విద్యుత్, ఉపాధి, విద్య, వైద్యరంగాల్లో
# దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచింది

- సమైఖ్య పాలనలో ఎదుర్కొన్న నీటి గోస మళ్లీ రావద్దని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి
- చెరువుల పండుగ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూన్8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్, ఉపాధి, విద్య, వైద్యం తదితర రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. తాళ్ల చెరువు, అమ్మ చెరువు, నల్ల చెరువు, మర్రికుంట చెరువులపై నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో సాగునీటికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు, పట్టణ ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... సమైఖ్య పాలనలో సాగునీటి కోసం ఎదుర్కొన్న కష్టాలు మళ్లీ రావద్దనే రాష్ట్రంలో సాగునీటి కోసం ప్రత్యేకంగా ప్రాజెక్టులపై దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో 60, 70 ఏళ్లుగా ఉన్న రాష్ట్రాల కంటే 9 ఏళ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. సాగునీటి వ్యవస్థ తెలంగాణ రూపాన్ని మార్చిందని వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు ఒకప్పుడు దుర్గంధానికి నిలయంగా ఉండేదని తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి ఆహ్లాదాన్ని పంచుతున్నామని మంత్రి తెలిపారు. నేడు కృష్ణా నీటితో వనపర్తి చుట్టూ ఉన్న చెరువులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయన్నారు. అన్యాక్రాంతమైన రాజనగరం అమ్మ చెరువు, నల్ల చెరువు, మర్రికుంట చెరువులను ఆధునీకరించామని గతంలో చెప్పిన విధంగా ఎవరూ ఊహించని విధంగా చెరువులను బాగు చేయడంతో పట్టణంలో ఇళ్లల్లో ఉండే బోర్లు రీచార్జ్ అయ్యాయని గతంలో నీళ్ల లేక పాడి పశువులు మేతలకు వలస పోయేవని, నేడు పాడి పశువుల పెంపకంతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని మంత్రి తెలిపారు. మురికినీళ్ల చెరువుల్లో చేరకుండా నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నామని అది పూర్తయితే వనపర్తి మరింత సుందరంగా కనిపిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





చెరువుల పండుగ కార్యక్రమానికి హాజరైన మహిళలు

## తహసీల్దార్ జన్మదిన వేడుకలలో అడ్డాకల్ మీడియా మిత్రులు

**అడ్డాకల్, జూన్8, ప్రభాతవార్త:** అడ్డాకల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో జన్మదిన వేడుకలో మీడియా మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు సూర్య పత్రిక రవిగౌడ్, ఆంధ్రప్రభ శ్రీనివాసులు, మన తెలంగాణ చంద్రశేఖర్, వెలుగు ప్రసాద్, విఫైవ్ మంగరాయి వెంకటేష్ న్యూస్ వన్ యాదయ్య సాగర్, తెలుగు సత్తా సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండగ

**గండీడ్, జూన్ 08 ప్రభాతవార్త:** మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండగ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ముదిరాజ్‌లు వాడే వలను అద్భుతంగా నిర్మించి వలను మత్స్యకారులతో కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ గాలిపోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన చేసి పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీతో నైనోని చెరువు కట్ట దగ్గర అమ్మవారికి నైవేద్యం పెట్టి భోజనాలు ఏర్పాటు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రం తెలంగాణ, గతంలో నీళ్లకు కరెంటుకు ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. నైనోని చెరువులో మంత్రి సహకారంతో ముదిరాజ్‌లకు త్వరలోనే ముదిరాజ్ సంఘం బిల్డింగ్ నూతనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది తెలంగాణ ప్రభుత్వ నైనోని చెరువులో మూడు లక్షల యాభై వేల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. అలాగే ముదిరాజ్‌లకు సంఘంలో ప్రతి ఒక్కరికి మెంబర్‌షిప్ ఏర్పర్చి వారికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా బైకులు, బుల్లేరాను చేపలు పట్టడానికి వలలను అందిస్తుందని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పూడిక తీయడం వల్ల ప్రతి చెరువు నిండుకుండలా ఉందని తెలిపారు. చెరువులు నిండుకుండలా ఉండడం వల్ల రైతులు పంటలు గణనీయంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి రాధాంజనేయులు, స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్‌జ్యోతి, కార్యదర్శి రామచంద్రయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ జంగల్ల వెంకట్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు బోయినకుంట కేశవులు, శ్రీనివాసులు, వెంకటయ్య, బాలరాజ్, అంగన్‌వాడి టీచర్, ఆశా వర్కర్‌లు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.